## క్లుప్తంగా

### మొరం తరలింపును అడ్డుకున్న గ్రామస్తులు



సంగెం : ఎల్గూర్‌రంగంపేట చెరువు నుంచి మొరం తరలిస్తుండగా మంగళవారం మొంద్రాయి గ్రామస్తులు అడ్డుకున్నారు. స్థానికుల కథనం ప్రకారం.. ఎల్గూర్‌రంగంపేట చెరువు నుంచి ముమ్మడివరం మీదుగా చింతలపల్లి వరకు చేపట్టిన రోడ్డు పనులకు అనుమతి తీసుకోకుండా ఓ కాంట్రాక్టర్ మొరం తరలిస్తున్నాడు. అంతేకాకుండా మొంద్రాయి గ్రామానికి తాగునీరందించే బావిని ఆనుకుని తవ్వకాలు చేపట్టడంతో గ్రామస్తులు అడ్డుకున్నారు. ఐబీ ఏఈ హమీద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎల్.నరేష్ తెలిపారు.

### విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకోవాలి



నర్సంపేట : విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ సూచించారు. ఈ మేరకు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం విద్యార్థులకు మొదటి, రెండో సంవత్సరం విద్యార్థులు మంగళవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడారు. కళాశాలకు చెందిన విద్యార్థులు వివిధ యూనివర్సిటీల్లో ఉన్నత విద్యను అభ్యసించాలని కోరారు. కళాశాలకు అటానమస్ హోదా ఉందని, ఈ సౌకర్యం వల్ల కళాశాలలో మార్కెట్ డిమాండ్ అనుగుణంగా నైపుణ్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్, సిబ్బందిని విద్యార్థులు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనాథ్, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఐ.శివనాగ శ్రీను, అకాడమిక్ కో ఆర్డినేటర్ ఎం.నరేందర్, మహిళా సాధికారత సెల్ కో ఆర్డినేటర్ డాక్టర్ టి.సుమతి, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

### పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి



నర్సంపేట : కాంగ్రెస్ ప్రజా పాలనలో పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్లెపల్లి ప్రణయ్‌దీప్, డీబీడీపీఎస్ జాతీయ అధ్యక్షుడు అందె రవి డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని అంబేడ్కర్ నగర్‌లో మంగళవారం గరీబోళ్ల తృతీయ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో మలిదశ ఉద్యమకారులను గుర్తించాలని కోరారు. పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వ పాలనలో ప్రశ్నించే గొంతులకు సంకెళ్లు వేశారని తెలిపారు. నర్సంపేట ప్రభుత్వ భూమిలో 813సర్వే నంబర్‌లో గూడు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకున్నారని తెలిపారు. మూడు సంవత్సరాలుగా రెక్కాడితే డొక్కాడని గరీబోళ్ల వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని, ప్రజా పాలన ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని ఎమ్మెల్యే దొంతి దొంతి మాధవరెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. కార్యక్రమంలో జలగం రమేష్, బాబు రాజుయాదవ్, బోయిని నారాయణ, గుంపుల మాలతీలత, చింతం సిద్ధు, మునిగే యాకోబు, మాదాసి బాబు, వీరేశం, రాజు పాల్గొన్నారు.

### మే డేను జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న కుమార్

వర్ధన్నపేట : అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని మే 1న డే ను (నేడు) జయప్రదం చేయాలని రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ(ఆర్ఎస్‌పీ) జిల్లా కార్యదర్శి వల్లందాసు కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన వర్ధన్నపేట పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పోరాటాలు చేసి త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేసేందుకు నాలుగు కోడ్‌లను తెచ్చిన మోదీ ప్రభుత్వాన్ని లోకసభ ఎన్నికల్లో కార్మికులు, కర్షకులు తగిన రీతిలో గుణపాఠం చెప్పాలన్నారు. కార్మికుల హక్కుల కోసం చికాగో అమరవీరులు అందించిన స్ఫూర్తితో రానున్న కాలంలో పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. బీజేపీ అనేక కుట్రలు చేస్తుందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని సంవత్సరానికి 200 రోజుల పనులు కల్పించి కనీస వేతన చట్టం ప్రకారం రూ. 800 కూలీ ఇవ్వాలని పట్టణ ప్రాంతంలో ఉపాధి హామీ పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. సమరశీల మిలిటెంట్ పోరాటాలతో కార్మికులు, కర్షకులు శ్రమజీవులు అందరు కలసి రావాలని కోరారు.

# ‘పది’లో ప్రభుత్వ పాఠశాలల ప్రభంజనం



పుప్పాల చరణ్ 9.5/10



గుంటి ఉదయ్‌కిరణ్

నర్సంపేట : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో దొపాటి చైతన్య 9.5 జీపీఏతో ఉత్తీర్ణత సాధించింది. ప్రధానోపాధ్యాయుడు పి.కాంతారావు మాట్లాడుతూ పాఠశాలకు చెందిన 63మంది విద్యార్థులు పరీక్ష రాయగా 62మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. అలాగే అభ్యాస్ హైస్కూల్‌కు చెందిన పుప్పాల చరణ్ 9.5 జీపీఏ, గుంటి ఉదయ్‌కిరణ్ 9.3 జీపీఏలతో ద్వితీయ స్థానంలో నిలిచారు. చైర్మన్ నరహరి రాజేందర్‌రెడ్డి, కరస్పాండెంట్ స్వాతి విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు.

**పదో తరగతిలో 95.79 శాతం ఉత్తీర్ణత**



మర్రి శ్రేష్ఠ (9.5/10)

నర్సంపేట రూరల్ : పదో తరగతి ఫలితాల్లో 95.79 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు నర్సంపేట మండల ఇన్‌చార్జ్ ఎంఈఓ రత్నమాల ప్రకటనలో పేర్కొన్నారు. 973 మంది పరీక్షలు రాగా 932 మంది ఉత్తీర్ణత సాధించారు. 42మంది ఫెయిల్ అయ్యారు. కమ్మపల్లి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, రాజుపేట జెడ్పీఎస్ఎస్ వందశాతం ఉత్తీర్ణత సాధించాయి. మండలంలోని మహేశ్వరం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలకు చెందిన ఎండీ మరియం, జి.యశ్వంత్, గురిజాల జెడ్పీఎస్ఎస్‌కు చెందిన మర్రి శ్రేష్మ, నర్సంపేట (బాలికల) పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

**పదిలో ప్రతిభ చాటిన విద్యార్థులు**



పూజిత(9.5)



సిద్ధు (9/10)



ప్రదీప్ కుమార్ (10/10)



చందన(9.5)



జాహ్నవి (10/10)

నల్లబెల్లి : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు ఎంఈఓ చదువుల సత్యనారాయణ తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 392 మంది పరీక్షలు రాయగా 369 మంది విద్యార్థులు ఉత్తీర్ణత (94 శాతం) సాధించారన్నారు. నల్లబెల్లి, రంగాపురం హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించగా.. మేడపల్లి హైస్కూల్‌లో 29 మంది విద్యార్థులకు గాను 27 మంది విద్యార్థులు, నందిగామలో 24 మందికి 23, నారక్కపేటలో 15 మందికి 14, రుద్రగూడెంలో 14 మందికి 13, నారక్కపేటలో 15 మందికి 14, శనిగరంలో 7 మందికి 6, మూడుచెక్కలపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో 62 మందికి 53, కేజీబీవీలో 34 మందికి 26 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు వివరించారు. కాకతీయ బ్రిలియంట్ స్టార్ హైస్కూల్‌లో ప్రదీప్‌కుమార్ 10 జీపీఏ సాధించగా, కారుణ్య జ్యోతి హైస్కూల్‌లో గొనే జాహ్నవి 10 జీపీఏ సాధించినట్లు పేర్కొన్నారు.

**మండల టాపర్‌గా గురుకుల విద్యార్థిని ఆద్య**



ఆద్య (9.5)



సీహెచ్ శ్రుతి (9.3)

రాయపర్తి : మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థిని ఆద్య 9.5 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచినట్లు ఎంఈఓ నోముల రంగయ్య తెలిపారు. 450 మంది విద్యార్థులకు గాను 381 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ తెలిపారు. మండలంలోని కొండూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని సీహెచ్ శ్రుతి 9.3 జీపీఏ, రాయపర్తి హైస్కూల్‌కు చెందిన విద్యార్థి శ్రేయాన్ 9.2 జీపీఏ, శ్రీమహాత్మా హైస్కూల్ విద్యార్థి లక్ష్మీప్రసన్న 9.2 జీపీఏ, కొత్తూరు హైస్కూల్‌కు చెందిన ఎం.సింధు 9జీపీఏ, ఊకల్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థి సాయికిరణ్ 8.5 జీపీఏ, తిర్మలాయపల్లి హైస్కూల్ విద్యార్థిని సౌమ్య 8.5, కేజీబీవీ విద్యార్థిని అనూష 8.3, పెర్కవేడు హైస్కూల్‌కు చెందిన విద్యార్థి గణేష్ 8.5, మైలారం హైస్కూల్ చెందిన విద్యార్థిని ఇందు 8 , కాట్రపల్లి హైస్కూల్ విద్యార్థి యశ్వంత్ 8.2, కొలన్‌పల్లి హైస్కూల్ విద్యార్థి శివరామకృష్ణ 8.8 , కేశవాపురం హైస్కూల్ విద్యార్థిని శ్రావణి 8, సన్నూరు హైస్కూల్ విద్యార్థిని శృతి 7.7 జీపీఏలు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల టాపర్‌గా నిలిచిన ఆద్యాను ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర్ అభినందించారు.

**మండల టాపర్‌గా భూక్యా నందిని..**



నందిని (8.5)

గీసుకొండ : మండలంలో మొగిలిచర్ల జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన భూక్యా నందిని పదో తరగతి ఫలితాల్లో 8.5 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచింది. వంచనగిరిలో కేజీబీవీ, మోడల్ స్కూల్ ఉండగా మొత్తం 377 మంది పరీక్షలు రాయగా వారిలో 340 మంది(92.6) శాతం మంది ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓ చదువుల సత్యనారాయణ తెలిపారు. విశ్వనాథపురం శివారులో నిర్వహిస్తున్న పరకాల సోషల్ వెల్ఫేర్ బాలుర పాఠశాలలో 71 మంది పరీక్షలు రాయగా వంద శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. అదే పాఠశాలకు చెందిన నాగచైతన్య 10/10 సాధించినట్లు పేర్కొన్నారు. మోడల్ స్కూల్‌లో జయంత్ కుమార్ రెడ్డికి 9.2, ధర్మారం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి జాహ్నవి 9.2, గంగదేవిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని 9.2 జీపీఏ సాధించినట్లు తెలిపారు. గొర్రెకుంట, వంచనగిరి జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణులైనట్లు పేర్కొన్నారు.

**టెన్త్ మండల టాపర్‌గా నవ్య..**



బాతుల నవ్య (9.7)



రేవూరి శ్రీవిద్య (9.3)

దుగ్గొండి : పదోతరగతి ఫలితాలలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని బాతుల నవ్య (9.7) జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచారు. నాచినపల్లి, తిమ్మంపేట, లక్ష్మీపురం ప్రభుత్వ పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయి. నాచినపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించగా రేవూరి శ్రీవిద్య(9.3)జీపీఏతో ప్రథమస్థానంలో నిలిచింది. తిమ్మంపేట ఉన్నత పాఠశాలకు చెందిన బి.పావని( 8.8) జీపీఏ, లక్ష్మీపురం ఉన్నత పాఠశాలలో ఇనుముల ఇందు (8.7), మల్లంపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన రామ్‌చరణ్ (9.3)జీపీఏ సాధించారు. మహ్మదాపురం ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఎం.వైష్ణవి(8.7), తొగర్రాయి ప్రభుత్వ పాఠశాలకు చెందిన జి. ఇందు(8.7) జీపీఏ సాధించారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 96 శాతం ఉత్తీర్ణత సాధించగా ఎన్.సంజన(8.3)తో ప్రథమ స్థానంలో నిలిచారు.



బానోత్ కుమారస్వామి



బి.శృతి (9.2)

పర్వతగిరి : మండలంలోని కేజీబీవీకి చెందిన 41మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 39మంది ఉత్తీర్ణత సాధించారు. కోల వర్షిత 8.8, బర్ల శ్రీనిధి 8.7, బి.హారిక, టి.విన్యశ్రీలు 8.5 జీపీఏ సాధించారు. జెడ్పీఎస్ఎస్ పర్వతగిరికి చెందిన 64మందికి 48 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా బి.శృతి 9.2, జి.ఆదర్శ్9.0 జీపీఏ సాధించారు. మోడల్ స్కూల్ పర్వతగిరి విద్యార్థి బానోత్ కుమారస్వామి 9.3 జీపీఏ, కల్లెడ ఆర్‌డీఎఫ్ పాఠశాలకు చెందిన ఎస్.రాజేష్ 10 జీపీఏ సాధించాడు. మండలంలోని చింతనెక్కొండ విజ్ఞాన భారతి విద్యాలయం విద్యార్థిని నూనావత్ ప్రసన్న 9.7జీపీఏ సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబర్చింది. ఈసందర్భంగా ఎంఈఓ సత్యనారాయణ మాట్లాడుతూ మండలంలోని గుంటూరుపల్లి, చౌటపల్లి, గోపనపల్లి జెడ్పీఎస్ఎస్‌లో వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

**చెన్నారావుపేటలో..**



నవ్యశ్రీ 9.7 జీపీఏ



బి.స్పందన (9.5)



సౌమ్యశ్రీ (9.3)

చెన్నారావుపేట : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 369 మంది విద్యార్థులలో 334 మంది ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ రత్నమాల చెప్పారు. మండలంలోని పాపయ్యపేట గుడ్‌షపర్డ్ స్కూల్ 100 శాతం ఉత్తీర్ణత సాధించిందన్నారు. అమీనాబాద్ మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు లావుడ్య నవ్యశ్రీ 9.7, సీహెచ్ సౌమ్యశ్రీ 9.3, హాసిని 9.2, సిద్ధు 9.0, ఆర్.పూజిత 9.0లతో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి తెలిపారు. కేజీబీవీకి చెందిన విద్యార్థులు బి.స్పందన 9.5, ఎ.స్పందన 9.5, జి.అక్షిత 8.8 జీపీఏ సాధించినట్లు ఎస్ఎ జ్యోతి చెప్పారు. విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.అలాగే సిద్ధార్థ పాఠశాల నుంచి 9.8 జీపీఏ సాధించారు.

**ఖానాపురంలో..**



అమూల్య 10/10



తేజశ్రీ (10)



దివ్యశ్రీ (10)



అంజలి 9.5

ఖానాపురం: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలతో పాటు మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులు 10/10 జీపీఏ సాధించారు. ఖానాపురంలో 13 మంది, అశోక్ నగర్-27, బుధరావుపేట-15, దబ్బీర్‌పేట-3, మంగళవారిపేట-19, ధర్మరావుపేట-17, కొత్తూరు-14, మనుబోతులగడ్డ-16, కేజీబీవీ-45, మోడల్ స్కూల్-79, జ్యోతి బాపూలే-79 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఆయా పాఠశాలల హెచ్ఎం, ప్రిన్సిపాళ్లు తెలిపారు. జ్యోతి బాపూలేకు చెందిన అమూల్య, తేజశ్రీ, దివ్యశ్రీ, గౌతమి, కావేరి 10 జీపీఏ సాధించగా, ధర్మరావుపేట పాఠశాలకు చెందిన అంజలి 9.5 జీపీఏ సాధించింది.

**నెక్కొండ మండలంలో 92 శాతం..**



మాలోత్ అఖిల్ (9.8/10)

నెక్కొండ : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండల వ్యాప్తంగా 92 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ వి.రత్నమాల మంగళవారం తెలిపారు. మోడల్ స్కూల్ విద్యార్థులు మాలోత్ అఖిల్ 9.8 జీపీఏ సాధించారు. మండలంలోని పెద్దకొర్పోల్ జెడ్పీ ఉన్నత పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించింది. మండల కేంద్రంలోని విద్యోదయ గురుకుల విద్యాలయానికి చెందిన కొయ్యడి రాహుల్ 10/10 సాధించగా, అర్షియా జబీన్, ఆర్.ఉషస్వీ, జి.వర్ష, వీరన్న, రషిత 9.8 జీపీఏ సాధించారు. అలాగే గౌతమి విద్యానికేతన్‌లో బి.సహజల్ యోధన్ శాస్త్రీ 9.8, సెయింట్ థెరిసా హైస్కూల్‌కు చెందిన విద్యార్థి ఎం.ప్రదీప్ 9.7 జీపీఏ సాధించారని ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్ తెలిపారు.



ఎన్. జ్యోత్స్న (9.8/10)



నాగబెల్లి హసిని (9.7/10)



పసునూరి అంజలి (9.5/10)

సంగెం : మండలంలో మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంతో పాటుగా తొమ్మిది ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ఒక ఎంజేపీ, మూడు ప్రైవేట్ పాఠశాలలున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 233 మంది బాలురు, 190 బాలికలు మొత్తం 423 మంది పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 214 బాలురు, 183 మంది బాలికలు మొత్తం 497 ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ విజయ్‌కుమార్ తెలిపారు. ఎంజేపీలో ఇ.సాకేత్ 10/0, మొంద్రాయి ప్రభుత్వ పాఠశాలలో నాగబెల్లి జ్యోత్స్న 9.8, కేజీబీవీలో పసునూరి అంజలి 9.5 జీపీఏ సాధించారు. మండలంలో కేజీబీవీ, సంగెం, తిమ్మాపూర్, గవిచర్ల ప్రభుత్వ పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు.

## రాహుల్ ప్రధాని కావడం ఖాయం

● నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి




మాట్లాడుతున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, పక్కన ఎంపీ అభ్యర్థి బలరాంనాయక్

నెక్కొండ : కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మహేశ్వర గార్డెన్‌లో మంగళవారం మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే దొంతి హాజరై మాట్లాడుతూ 10 వేల ఓట్ల మెజార్టీతో మహబూబాబాద్ ఎంపీగా పోరిక బలరాంనాయక్‌ను గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ మాట్లాడుతూ తాను ఎంపీగా, కేంద్ర మంత్రిగా మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో ఎంతో అభివృద్ధి చేశానని తెలిపారు. టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పెండెం రామానంద్, జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్ల రవీందర్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ నెక్కొండ అధ్యక్షుడు తోకల శ్రీనివాసరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీశ్‌రెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి శివకుమార్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ, మండల అధ్యక్షురాలు నాగేంద్రమ్మ, నర్సంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ పాల్గొన్నారు.

**కాంగ్రెస్‌లో పలువురి చేరిక**

దుగ్గొండి : మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. బ్లాక్ కాంగ్రెస్ నర్సంపేట అధ్యక్షుడు తోకల శ్రీనివాసరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రల్ల బాబు ఆధ్వర్యంలో బొటికె సంజీవ, కుసుమ సత్యనారాయణ, మడిపల్లి చంద్రమౌళి, అపరాదపు కుమారస్వామి, ముప్పారపు రవీందర్, శ్రీనివాస్, వేముల రాజు పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే దొంతి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు వేముల ఇంద్రదేవ్, కొలిపాక బుచ్చయ్య, బూరుగు రవీందర్ పాల్గొన్నారు.

## రచయితలపై దాడి అప్రజాస్వామికం



నిరసన తెలుపుతున్న నాయకులు

నర్సంపేట : కవులు, రచయితలపై దాడి చేయడం అప్రజాస్వామికమని తెలంగాణ ప్రజాఫ్రంట్ నాయకుడు జనగాం కుమారస్వామి, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు కల్లపల్లి ప్రణయ్‌దీప్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో మంగళవారం నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాకతీయ విశ్వవిద్యాలయంలో సమూహ ఆధ్వర్యంలో లౌకిక-విలువలు సాహిత్యం సదస్సుపై ఏబీవీపీ అల్లరి మూకలు దాడి చేయడం సరికాదన్నారు. ఈ ఘటనను లౌకిక ప్రజాస్వామిక వాదులు ఖండించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీజేఎస్ నాయకులు ఎస్‌కె.జావేద్, సందాని, తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకుడు మహబూబ్‌అలీ, సీపీఐ(ఎం) నాయకుడు హన్మకొండ శ్రీధర్, బీసీ సంఘం నాయకుడు పంజాల రాజు, శ్రీనివాస్, బాబా, బాలు, రాజు, శ్రీకాంత్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఏసీపీ కిరణ్‌కుమార్


నర్సంపేట : ప్రతీ ఓటరు తన ఓటు హక్కును విధిగా వినియోగించుకొని ఓటింగ్ శాతాన్ని పెంచడానికి కృషి చేయాలని నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్ సూచించారు. ఈ మేరకు పట్టణంలోని ఏసీపీ కార్యాలయంలో వినియోగదారుల మండలి, స్వచ్ఛంద సంస్థల సమాఖ్యల ఆధ్వర్యంలో మంగళవారం ఓటరు చైతన్య కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. ఓటరు చైతన్య కార్యక్రమాన్ని చేపట్టిన వినియోగదారుల మండలి బాధ్యులు, సంస్థల బాధ్యులను అభినందించారు. నర్సంపేట సీఐ రమణమూర్తి, దుగ్గొండి సీఐ రాజగోపాల్, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, ఖానాపూర్, న్సంపేట ఎస్సైలు రామారావు, అరుణ్, రఘుపతి, వినియోగదారుల మండలి జిల్లా అధ్యక్షుడు గిరగాని సుదర్శన్‌గౌడ్, స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ బాధ్యుడు బెజ్జంకి ప్రభాకర్, ఏఎస్ఆర్ ఫౌండేషన్ బాధ్యుడు ఎర్రబోయిన రాజశేఖర్, స్వేచ్ఛశ్రీ స్వచ్ఛంద సంస్థ బాధ్యురాలు మైసా వసంత, కన్స్యూమర్ ఫోరం సభ్యులు నాగెల్లి సారంగం, సభ్యులు కాసుల వెంకటచారి, రాముసేవక్, తదితరులు పాల్గొన్నారు.

**కంటి వైద్యశిబిరం**




పర్వతగిరి : నెక్కొండ గ్రామీణ హితకారిణి సేవా సంఘం బ్రాంచ్ చింతనెక్కొండ గ్రామ ఆధ్వర్యంలో హనుమకొండ శరత్ కంటి ఆస్పత్రి సౌజన్యంతో మంగళవారం సంఘ కార్యాలయంలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దివ్య 40మందికి కంటి పరీక్షలు నిర్వహించి 10మందికి శస్త్ర చికిత్సలు అవసరమని తెలిపారు. సంఘం అధ్యక్షుడు గటిక మల్లయ్య, సంకినేని ధర్మారావు, దేవేందర్‌రావు, స్వామి, ఉప్పలయ్య, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

**సన్మానం**



నర్సంపేట : పీఏసీఎస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బొబ్బాల రమణారెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు. ఈ మేరకు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కీసరి అజయ్, మండల ఉపాధ్యక్షుడు వేముల నవీన్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. బానోత్ లక్ష్మణ్‌నాయక్, గుజ్జుల మాధవరెడ్డి, చీకటి ఓదెలు, శంకర్‌నాయక్, పెండ్యాల రాజు, రామ్‌రెడ్డి పాల్గొన్నారు.

**చిన్నారికి చేయూత**



చెన్నారావుపేట : మండల కేంద్రానికి చెందిన దివ్యాంగుడు తడుక అనిల్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా అతనితో కలిసి చదువుకున్న 2006-2007 పదో తరగతికి చెందిన బాల్యమిత్రులు అనిల్ కుమార్తె పేరు మీద రూ. 25,000 పోస్టాఫీస్‌లో ఫిక్స్ డిపాజిట్ చేసి అందుకు సంబంధించిన పత్రాలను మంగళవారం అందించారు. దీంతో గ్రామస్తులు మిత్ర బృందాన్ని అభినందించారు. కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. సాయం అందించిన వారిలో మాదాసి రమేష్, మండ విక్రం, తడక రాజు, తడుక నర్సయ్యలు ఉన్నారు.


## సంక్షిప్త సమాచారం

**చర్య తీసుకోవాలి**



చెన్నారావుపేట : దళితుడిపై దాడికి పాల్పడిన వారిపై చర్య తీసుకోవాలని అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాంకాల యాదగిరి అన్నారు. ఈ మేరకు మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇదే గ్రామానికి చెందిన దళితుడు మధుకర్‌ను తన ఇంటికి వెళ్లి కొట్టడమే కాకుండా కులం పేరుతో దూషించిన వట్టి శ్రీనివాస్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, రవికిరణ్‌రెడ్డి, రాజిరెడ్డిలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లయ్య, డివిజన్ ఇన్‌చార్జ్ ఆకులపల్లి ఉప్పలయ్య, మహేందర్, ప్రవీణ్, విష్ణు, సుమన్, అఖిల్, రవి, తదితరులు ఉన్నారు.

**బాధిత కుటుంబాలకు పరామర్శ**



నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని రెండో వార్డుకు చెందిన ముత్తినేని శ్రీనివాస్, 18వ వార్డుకు చెందిన కొండ్ర సదానందం మంగళవారం మృతి చెందారు. కాగా, శ్రీనివాస్, సదానందం మృతదేహాలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు పెండెం రామానంద్, జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు, పాలాయి శ్రీనివాస్, బత్తిని రాజేందర్, తిరుపతి, విజయ్‌కుమార్, యాకూబ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే దొంతి పరామర్శ**

చెన్నారావుపేట : మండల కేంద్రానికి చెందిన తొగరు చెన్నారెడ్డి తల్లి విజయ రోడ్డు ప్రమాదంలో మంగళవారం మృతి చెందింది. కాగా విజయ మృతదేహంపై నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో ఎంపీపీ బాదావత్ విజేందర్, వీరారెడ్డి, జెడ్పీటీసీ బానోత్ పత్తినాయక్, సొసైటి వైస్ చైర్మన్ చింతికింది వంశీ, జక్క అశోక్, జున్నూతుల రాంరెడ్డి, కుండె మల్లయ్య, భూక్య శ్రీను, యాకూబ్‌రెడ్డి, పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు.

**ఝాన్సీరెడ్డి పరామర్శ**

రాయపర్తి : మండలంలోని సన్నూరుకు చెందిన కాంగ్రెస్ నాయకుడు గాదె రణధీర్‌రెడ్డి తల్లి వినోద మృతిచెందగా కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి మంగళవారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మైలారం గ్రామానికి చెందిన కోల సోమయ్య మృతిచెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు.

**కాంగ్రెస్ పార్టీలో చేరిక**

రాయపర్తి : మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పాల్వంచ కోటేశ్వర్, పింగిళి సాగర్‌రెడ్డి కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి సమక్షంలో పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారికి సూచించినట్లు తెలిపారు.

**అభినందన**

రాయపర్తి : మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన కొండా పృథ్వీరాజ్ జేఈఈ మెయిన్స్‌లో 316 ర్యాంక్ సాధించాడు. కాగా మంగళవారం గ్రామానికి చేరుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పృథ్వీరాజ్‌ను శాలువాతో అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా ర.10వేలు ఆర్థికసాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, గ్రామపార్టీ అధ్యక్షుడు దొమ్మటి సుభాష్, భాస్కర్ పాల్గొన్నారు.

**ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ మోసం**

శాయంపేట : అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందని, పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి మోసం చేసేందుకు చూస్తుందని జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి విమర్శించారు.

## ఎంపీగా సుధీర్‌కుమార్‌ను గెలిపించాలి



రాయపర్తి : వరంగల్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కొత్తూరు, సూర్యతండా, పెర్కవేడు, కొండాపురం, ఊకల్, సన్నూరు, మొరిపిరాల, కాట్రపల్లి, కొలన్‌పల్లి, కేశవాపురంలో మంగళవారం జరిగిన కార్యకర్తల సమావేశాల్లో ఆయన మాట్లాడారు. ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, జిల్లా నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.